# వన దేవత మంత్రం

విశ్వజ

పచ్చని చెట్లతో గలగలపారే సెలయేళ్ళతో, మనుపెక్కిన నీలి పర్వతాలతో కనువిందు చేసిన జంబూద్వీపం. ఇప్పుడు మృత శరీరంలా వున్నది.

కారణం...?

ఆశ... మనిషి మితిమీరిన ఆశతో చేజేతులారా కొనితెచ్చుకున్న ఉత్పాతం.



ఒకప్పుడు ప్రకృతి సోయగాలతో అలరారిన జంబూద్వీపంలో అరాచకాలు పెచ్చు మీరాయి. స్వార్థం, నయవంచనలు, అధర్మం పుట్టగొడుగుల్లా పెరిగిపోయాయి. తాను సృష్టించిన ధనమే ప్రధాన మని దాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ దాని వలలో చిక్కుకుని ప్రకృతిని విస్మరించాడు ఆ ద్వీపపు రాజు.

కొన్ని వేల సంవత్సరాలుగా జంబూద్వీపంలో ఆనందంగా విహరించిన వనదేవతకు కష్టాలు ప్రారంభమయ్యాయి. స్వేచ్ఛగా తుళ్ళుతూ తూలుతూ పరవశించిపోయిన వనదేవత, మాన వుని పై గల మమకారంతో, సకాలంలో వర్షాలు కురిపించింది. విపరీత కాలాలలో వచ్చే వరదలను అడ్డుకుంది. భూకంపాలను అదిలించింది. ఫల పుష్పాలతో, మనోహరమైన సౌందర్యంతో, పచ్చని మైదానాలతో, పంట పొలాలతో జంబూద్వీపాన్ని స్వర్గంలా వుంచింది. మనిషికి ప్రధానమైన ప్రాణ వాయువును అందించి జోల పాడింది. ఇంత చేసిన వన దేవతను పూర్తిగా మరచిపోయారు జంబూ ద్వీప ప్రజలు.

''ధనం మూలం ఇదం జగత్'' అంటూ దాని మత్తులో మునిగిపోయిన ఆ ద్వీప రాజు.. మధువు, జూదాలను, అర్థనగ్న నృత్యాలను ప్రోత్స హించాడు. మోసాలను, అవినీతిపరులను చూసీ చూడనట్టు వదిలేశాడు.

ద్వీపాన్ని సుభిక్షంగా మరో స్వర్గంలా ప్రేమతో చూసుకుంటున్న వన దేవతను తుదముట్టించాలని నడుం బిగించారు ద్వీపపు ప్రజలు. అనుకున్నదే తడువుగా ఆ జాతిని నాశనం చేయడం మొదలె ట్టారు. కనిపించిన వృక్షాన్ని కనిపించినట్టే ముక్కలు ముక్కలుగా నరికి పోగులు పెట్టసాగారు. ఆయా ప్రాంతాలలో రాతిగృహాలు చీమల పుట్టల్లా పెరిగి పోసాగాయి. తరిగి చిక్కి శల్యమౌతున్న వన దేవత ఆక్రందనను విని కొన్ని మూగజీవులు ప్రాణాలు విడిచాయి. విహంగాలు ఆకాశంలోనే ఆత్మార్పణం చేసుకున్నాయి. ఆ ప్రజల వికటాట్టహాసాల నడుమ వనదేవత రోదన అరణ్యరోదనే అయ్యింది. ఈ దృశ్యాలను చూసిన నదులు భయంతో కుంచించు కుపోసాగాయి.

ఇన్ని ఘోరాలు జరుగుతున్నా.. రాజుగాని, ప్రజలు గాని ఏమీ పట్టనట్టే ఆనందోత్సాహాలలో మునిగిపోయారు. ధనమే ప్రత్యక్ష దైవమనుకు న్నారు. ధనంతో ఏమైనా చేయగలమనుకున్నారు. వనదేవతను నమ్ముకున్న కొందరమాయకులు ఆర్థాకలితో మరణించారు. ఆ ద్వీపాన్ని వదలి దూరంగా వెళుతున్న వనదేవతను చూసి వింతరో గాలు చుట్టుముట్టాయి. కొందరు ఆ రోగాల బారిన పడ్డారు. ఇదే మంచి తరుణంగా భావించి ప్రజలను దోచుకోవడం ప్రారంభించారు వైద్యులు.

జంబూద్వీపం నుంచి వనదేవత పూర్తిగా నిష్క్రమించడంతో, వన రాక్షసులు, భూకంప భూతాలు చుట్టుముట్టాయి. ప్రజల హాహాకారాలు మిన్నుముట్టాయి. ఆ ద్వీప ప్రజలు అకాల మృత్యు వాత పడ్డారు. కొందరు బ్రతికి బట్టకట్టి నిరాశ్రయు లయ్యారు. వరద రాక్షసి భూకంప భూతాల స్వైర విహారంతో జంబూద్వీపం ముప్పావు వంతు వజవ జమని వణికింది. రాజు రోగాల బారిన పడి దిక్కు లేని చావు చచ్చాడు. అలా కొద్దికాలం గడిచిన తరు వాత ఆ ద్వీపపు యువరాజు పెరిగి పెద్దవాడైనాడు. శ్మశానాన్ని పోలి వుండే దేశంలోని కొంత భూభా గాన్ని చూసి బాధపడ్డాడు. మారువేషంలో ఊళ్ళోకి వచ్చాడు. రాచ వీదుల్లో తిరుగుతున్న ప్రజలు ధగ ధగలాడే ఆభరణాలు, విలువైన చీనీ చినాంబరాలు ధరించి వున్నారు. అయితే వారి వదనాలలో నైరాశ్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. శల్యాలకు చుట్టిన చర్మంతో శవాలు నడుస్తున్నాయా.. అన్నట్టు వుంది వారిని చూస్తుంటే.

అలా చూస్తూ ముందుకు నడుస్తున్నాడు యువరాజు. ఒక వీధిలోకి ప్రవేశించాడు. ఆ వీధిలో ఇరువైపులా దుకాణాలు వున్నాయి. ఆ దుకాణా లలో రాశులు పోసున్న వజ్రవైఢూర్యాలు, ఆభర ణాలు, విలువైన వలువలు వున్నప్పటికీ అటుగా వెళుతున్న ప్రజలు వాటివైపు కన్నెత్తి చూడటం లేదు. వ్యాపారస్థులు దైన్య వదనంతో కూర్చుని వున్నారు.

యువరాజు 'విలువైన' ఆ వీధిలోంచి ముందుకు నడుస్తున్నాడు. ఒక స్త్రీ ప్రక్కగా కూర్చుని దీనాతి దీనంగా ఏడుస్తున్నది. ఒడిలో పసివాడు వున్నాడు. ఆమె ముందు రాశి పోసిన ట్లుగా ధనం వున్నది. ఆమె యువరాజును చూసి '' బాబూ! రెండు రోజుల నుంచి గుక్కెడు నీళ్ళు దొరక్క గొంతు పిడచకట్టుకుని పోయింది. లేవడా నికి శక్తికూడా లేదు. వీడు నా బిడ్డ. నీటికి తపిస్తూ కొన ఊపిరితో వున్నాడు. ఈ ధనమంతా తీసుకుని కాసిన్ని నీళ్ళతో నా బిడ్డ గొంతు తడిపి మమ్మల్ని బ్రతికించు'' అని పరిపరి విధాలా వేడుకున్నది యువరాజును మామూలు మని షిగా భావించి.

యువరాజు హృదయం కలుక్కుమన్నది. అక్కడ నిలబడి ఆమె ఆవేదనను చూడలేక ముందుకు నడిచాడు. వడివడిగా అలా ముందుకు నడుస్తున్న యువరాజుకు ఒక దృశ్యం కనిపించింది. ఓ ఇంటి ముందు జనం గుంపులు గుంపులుగా చేరి ఒకరినొకరు తోసుకుంటూ తిట్టుకుంటూ దేనికో సమో ఆతృతతో పోటీ పడుతున్నారు. వారి చేతిలో ధనంతో నింపిన మూటలున్నాయి.

ఆ ఇంటి యజమాని కాబోలు అక్కడ వున్నవా రిని ఉద్దేశించి...

''మీరంతా ఇలా పోట్లాడుకోవడం తగదు. నా వద్ద ఉండే ఈ అమూల్యమైన వస్తువులను మీకు సమంగా పంచుతాను. అయితే రెండు కమండ లాల నీటికి నాలుగు వజ్రాలు యివ్వాలి. అలాగే చారెడు బియ్యానికి వీశడు బంగారు ఇవ్వాలి'' అన్నాడు.

గుంపులోంచి కొందరు ''మాకు మీరిచ్చే దాని కంటే ఎక్కువ నీళ్ళు, బియ్యం కావాలి. మీరడిగిన దానికంటే నాలుగు రెట్లు ఎక్కువ ఇచ్చుకుంటాం'' అన్నారు.

అప్పుడు ఇంటి యజమాని...

''చూడండి.. ఇక్కడ గొప్ప, పేదా తేడా అంటూ లేదు. నేనిచ్చేది తీసుకుని వెళ్ళండి. ఒకరికి ఎక్కువ ఒకరికి తక్కువ అంటూ లేదు. ఇష్టమైతే తీసుకోండి లేకుంటే వెళ్ళిపోండి'' అన్నాడు కటు వుగా.

వారి సంభాషణ వింటున్న యువరాజు...

ఇటువంటి భయంకరమైన పరిస్థితులలో కూడా న్యాయపరంగా పంచుతున్న ఆ ఇంటి యజ మాని ఔదార్యానికి సంతోషపడ్డాడు.

అక్కణ్నించి ఇంకాస్త ముందుకు వెళ్ళేడు.

## ఫ్యాషన్‌లోకంలో కొత్తతార

ఈ పిల్ల పేరు యార్లగడ్డ భువన. పదహార ణాల తెలుగుపిల్ల. ఫ్యాషన్ ప్రపంచంలో ఇప్పుడు కొత్త సంచలనం. హైదరాబాద్‌లోని 'నిఫ్ట్' గ్రాడ్యుయేట్. భువన వాళ్ల అమ్మగా రికి చీరెల వ్యాపారం వుంది. ఆవిడ దగ్గరకు వచ్చే క్లయింట్స్ తీసుకునే చీరెలకు ఈ పిల్ల చక్కని డిజైన్లు సూచించేది. అవి వాళ్లకు అమితంగా నచ్చేవి. అంతే... భువనలో డిజై నర్ కావాలన్న కోర్కె బలపడింది. నిఫ్ట్‌లో చేరింది. తన అభిరుచికి మెరుగులు దిద్దు కుంది. ఇప్పుడా అమ్మాయి నగరంలో టాప్ డిజైనర్. కుర్రకారును తన డ్రెస్సులతో ఆదర గొడుతున్న జెనీలియా డిసౌజాకు మన భువనే దుస్తులు డిజైన్ చేస్తుంది. భారీ సిని మాలు చాలావాటికి తనే దుస్తులు డిజైన్ చేసింది.





## తొలిపాఠం

'నటనలో కాని, డాన్స్‌లో కాని, మగాళ్లకి పిచ్చెక్కించాలి. ఇదే నేను కెమెరా ముందు నేర్చుకున్న తొలిపాఠం' అంటోంది మేఘనా నాయుడు. పెద్దపెద్ద నిర్మాతల నుంచి మేఘనాకి ఇప్పుడు ఆఫర్లొస్తున్నాయి. అయినా, సినిమాల కంటే స్టేజి షోలకే తన ప్రయారిటీ అని చెబుతోంది. నెలకు పదిషోలను ఇస్తూ రెండు చేతులా సంపాదిస్తోంది. 'తెరపై సెక్సీగా కనిపిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. నాలో అందముంది కాబట్టే జనం చూస్తున్నారు. నేను అందగత్తెని కాకపోతే నా మొహం ఎవరైనా చూస్తారా? అయినా ప్రతి అమ్మాయి అందంగా కనిపించాలనే కోరుకుంటుంది. ఆ అభిరుచే లేకపోతే ఇన్ని కోట్లరూపాయల కాస్మటిక్స్ వ్యాపారం జరుగుతుందా?' అని మేఘనా ప్రశ్నిస్తోంది. మేఘనాకి ప్రధానమైన పోటీ మల్లికా షెరావత్. ఇద్దరికీ అస్సలు పడదు. ఒకరిపై మరొకరు నిప్పులు చెరుగుతూ వుంటారు. ఏది ఏమైనా ఇద్దరూ కూడా ప్రేక్షకుల్లో నిప్పు పుట్టిస్తున్నారు - ఇది మాత్రం నిజం.

అక్కడ ఆ ప్రదేశమంతా దుర్వాసనతో కూడుకుని వున్నది. విసిరేసినట్టు పడివున్న పశువులు, కుక్కలు, కోళ్ళ కళేబరాలు.. కొందరు బక్కచిక్కిన ప్రజలు కళేబరాల మధ్య కూర్చుని వాటి మాంసాన్ని చీల్చుకుని తింటున్నారు. ఆ దృశ్యాన్ని చూసిన యువరాజు శరీరమంతా కంపించిపో యింది. కడుపులో దేవినట్లై ఒక్క క్షణం అక్కడ నిల బడలేక వడివడిగా అంతఃపురానికి చేరుకున్నాడు. తన ప్రజల దీనావస్థను తలచుకుని వెక్కి వెక్కి ఏడ్చేడు. పొర్లి పొర్లి రోదించాడు గుండెలు ఎగిసె గిసి పడుతుండగా.

''నా ప్రజలు సుఖశాంతులతో వుండాలంటే నేనేం చెయ్యాలి. నాదేశం పచ్చగా కళకళలాడా లంటే నేనేవర్ని అర్థించాలి'' అంటూ రోదించాడు.

కర్తవ్యాన్ని ఎరిగిన వాడై వెంటనే అశ్వశాలకు వచ్చి అశ్వాన్ని అధిరోహించి ఎక్కడికెళ్ళాలో తెలి యని ప్రయాణాన్ని సాగించాడు.

అలా బయలు దేరిన జంబూద్వీపపు యువ రాజు కొన్ని యోజనాల దూరం ప్రయాణించాడు. కనుచూపు మేరా ఇసుక దిబ్బలు.. పైనుంచి భానుడు తన వాడి కిరణాలతో పొడుస్తున్నాడు. క్రింద నేల నుంచి సెగలు పైకి లేచి యువరాజును ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గొంతు తడారిపోతు న్నది. శరీరంలో నిస్సత్తువ ఆవరిస్తున్నది. గుర్రం కూడా బాగా అలిసిపోయింది. గుర్రం అలా రెండు అడుగులు వేయగానే యువరాజు సొమ్మసిల్లి కింద పడిపోయాడు.

మగత నుంచి కళ్ళు తెరిచి చూసిన యువరాజు ఆశ్చర్యానందాలకు లోనైనాడు!

యువరాజు చుట్టూ నిల్చున్న ప్రజల వదనా లలో చెరగని చిరునవ్వుతో ప్రశాంతంగా కనిపిస్తు న్నారు. యువరాజు ఆశ్చర్యం నుంచి తేరుకోక ముందే లేచి కూర్చున్నాడు. ఎటుచూసినా రకర కాల ఫలాలతో విరగ కాస్తున్న వృక్షాలు.. సువాస నలు వెదజల్లే పుష్పవనాలు.. నయగారాలు పోతూ ప్రశాంతంగా ప్రవహిస్తున్న నదీమతల్లులు.. ఆకా శాన్ని ముద్దాడుతున్న పర్వతాల నుంచి వయ్యా రంగా తుళ్ళుతూ దూకుతున్న జలపాతాలు.. పచ్చని చేలతో పిల్లల కేరింతలతో వాతావరణం ఆహ్లాదంగా వున్నది. యువరాజును కాపాడి సేదతీ ర్చిన వృద్ధుణ్ని అడిగాడు...

''ఇది ఏ దేశం'' అని.

''ఇది భూలోకంలోనే మారుమూలన వుండే సత్యలోకం'' అన్నాడు వృద్ధుడు.

''మీరు ఇంత ఆనందంగా, ప్రశాంతంగా వుండటానికి గల కారణం'' అడిగాడు యువరాజు.

''మాయొక్క స్వేచ్ఛా, ప్రశాంతయుత జీవనా నికి గల కారణం.. ఇక్కడ కొలువుదీరి వున్న వనదే వత'' అన్నాడు వృద్ధుడు.

''ఆమె నాకు కనిపిస్తుందా? నన్ను ఆ దేవత దగ్గరకు తీసుకుని వెళ్ళగలరా?'' అంటూ ప్రాధేయ పడ్డాడు యువరాజు.

''అలాగే''నంటూ యువరాజును వనదేవత వద్దకు తీసుకుని వెళ్ళేడు వృద్ధుడు.

యువరాజును తీసుకుని వెళ్ళిన ప్రాంతంలో ఎటు చూసినా వయ్యారాలు పోతూ, వృక్ష సంపద.. కానుగ, వేప, మద్ది, మర్రి, కొబ్బరి, మామిడి, జామ, వెలగ, పనస, దానిమ్మ ఒక్కటే మిటి.. సర్వజాతుల ఫల వృక్షాలు.. వాటి లేలేత ఆకుల కొమ్మలతో ఆనందంగా ఊగుతున్నాయి. ఒకవైపు సుగంధ ద్రవ్యాలతో కూడిన వృక్షజాతులు వెదజల్లే సువాసనలు.. మరోవైపు వివిధ రకాల పుష్పాల సుమధుర పరిమళాలు. చిలకలు, గోరు వంకలు పిచ్చుకల కిలకిల రావాలు, తన్మయ త్వంతో పరవశించి పాడుతున్న గండుకోయిలలు. కుందేళ్ళు, చెంగు చెంగుమని దూకుతున్న జింకలు, లేళ్ళు, వన్యమృగాలు వాటి నడుమ... చరాచర జీవ కోటిని ప్రేమతో సేదదీరుస్తూ దేదీప్యమానంగా వెలిగిపోతున్న వనదేవత... ఆ చిద్విలాస మోహన రూపాన్ని గాంచిన యువరాజు ఆ మాతృమూర్తి చరణాలపై వాలిపోయాడు.

''సస్యశ్యామలి... కామరూపిణి.. ఉగ్రదేవి.. ప్రశాంత వదని.. సర్వనామదేవి.. అమ్మా వనదే వతా.. ఈ సత్య లోకంలో మాదిరే మా జంబూద్వీ పాన్ని ఎందుకు చూడలేకున్నావు తల్లీ.. మా ప్రజల

రోదనలు ఆక్రందనలు నీకు వినిపించలేదా మాతా.. మేమూ మీ బిడ్డలమే కదా... మమ్మల్ని కరుణించ లేవా.. అంటూ పరిపరి విధాల ప్రార్థించాడు యువ రాజు.

వనదేవత ప్రసన్న వదనంతో చిరుదరహాస ధారిణై యువరాజును చూస్తూ...

''కుమారా.. ఈ లోకంలోని వారందరూ నాకు సమానులే. వన్యమృగాలు, విహంగాలు మీ మానవులందరూ నా బిడ్డలే. నాకెవ్వరిపైనా కించిత్ కోపం లేదు. పూర్వం ఈ సత్యలోకం వలే నీ జంబూద్వీపం కూడా పచ్చగా కళకళ లాడుతూ వెలిగిపోయింది. ధనవ్యామోహంలో పడిన నీ ప్రజలు రాతిగృహాలే ప్రధానమని ఎంచి నా సంతతిని నరికి పోగులు పెట్టేరు. మేము నీకు చేసిన 'మంచి'ని మరచి మా జాతిని కనుచూపుమేర తరిమి తరిమి కొట్టారు. వ్యామోహంలో చిక్కుకున్న నీ ప్రజలు వారి ఉనికినే కోల్పోగా, నా స్థావరాన్ని కూడా సర్వనాశనం చేసి వాళ్ళే చేతులారా నన్ను వెళ్ళగొట్టారు. కష్టాలను కొని తెచ్చుకున్నారు. 'చేసుకున్న వారికి చేసుకున్నంత' అని మీ మానవ భాషలో ఒక సామెత వున్నది'

''అమ్మా! నా ద్వీప ప్రజల తరపున క్షమాపణలు కోరుతున్నాను. మమ్మల్ని కరుణించు. మాకు ప్రాణభిక్ష పెట్టి కాపాడు మాతా'' అని అర్థించాడు.

''చిరంజీవి... నిన్ను చూస్తుంటే జాలి కలగడం లేదు. కోపం రావడం లేదు. అలా అని ద్వేషమూ లేదు. ఇంకా ఏమైనా కలగడం లేదంటే అవన్నీ మీ ద్వీపపు ప్రజలకు వర్తిస్తుంది. నాకు నీపై అవ్యాజమైన ప్రేమ మాత్రం కలుగుతున్నది. నీ కోరికపై నేను నీ ద్వీపానికి రావాలంటే ముందుగా నీ ప్రజలను మానసికంగా మార్చు. అలాగే మీకు తెలియని నిగూఢ ధర్మరహస్యాలను చెబుతాను విను.. నే చెప్పేవి అర్థం చేసుకుని మీ ప్రజలందరికి బోధించి వారిచేత పాటింప చేయి. అప్పుడు నీ ద్వీపం, నీ ప్రజలు సుభిక్షంగా వుంటారు. ఇక అప్పుడు నన్ను ప్రార్థించనవసరం లేదు. నేనే స్వయంగా ఏతెంచి మీ ద్వీపంలో స్థిర నివాస మేర్పరుచుకుంటాను'' అంటూ వనదేవత నిగూఢ ధర్మరహస్యాలను చెప్పడం మొదలు పెట్టింది...

కుమారా! మీ మానవ కుటుంబాల లోని ఒక్క కుటుంబానికి రోజంతా కావలసిన ప్రాణ వాయువును ఒక్క వృక్షం మీకు ఉచితంగా ప్రదానం చేస్తున్నది.

ఒక్క వృక్షానికి దాదాపుగా పది నుండి మూడు లక్షల వరకు పత్రాలు కలిగి వుంటాయి. ఆ పత్రాలన్నీ గాలిని వడబోసి మీకు కావలసినంత స్వచ్ఛమైన ప్రాణ వాయువును అందిస్తున్నాయి.

మా వృక్షాలు లేని ప్రదేశంలో కొన్ని లక్షల ధూళి కణాలు స్వైర విహారం చేస్తూ, మీకు అనారోగ్యాన్ని కలుగజేస్తుంటాయి. అదే మా వృక్షజాతి వుండే ప్రాంతాలలో భయంకరమైన ధూళి కణాలు కేవలం వందలోపే వుంటాయి. ఇంత తక్కువ స్థాయిలో ధూళికణాలు వుండటం వలన మీ ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్నాము. మా వృక్షజాతి అతి సహజమైన చల్లదనాన్ని మీకు ప్రసాదిస్తున్నాయి. మా జాతి పత్రాల ద్వారా కొన్ని శేర్ల నీటిని తేమ రూపంగా గాలిలోకి విడుదల చేస్తుంటాయి.. అందుకే మా వృక్షాల నీడ మీకు చల్లగా, హాయిగా వుండి చక్కటి తేజస్సును ప్రసాదిస్తున్నాయి.

వనదేవత, యువరాజుకు నిగూఢ ధర్మ రహస్యాలను చెబుతుండగా, ఒక లేడిపిల్ల చెంగున వనదేవత చెంతకు చేరింది. వనదేవత తన చేతుల్లోని లేలేత చిగుళ్లను లేడిపిల్ల నోటికి అందించింది. లేడిపిల్ల నోట కరచుకున్న చిగుళ్ళతో సంతోషంగా వెళ్ళిపోయింది. శిశువుకు, తల్లి, పాలతో కలిపిన గోరుముద్దలను తినిపిస్తుంటే ఆ శిశువు అల్లరిగా తింటూ ఆడుకుంటాడే అలా...

తరువాత వనదేవత యువరాజును చూస్తూ...

కుమారా... మా వృక్షజాతి అధికంగా వుండే చోటా గాలితో కలిసివచ్చే దుమ్ము, ధూళి వంటి కల్మషాలను, మలినాలను నిరోధించగలవు. ఒక్కొక్క వృక్షం ఇచ్చే చల్లదనాన్ని మీ కృత్రిమమైన యంత్రాలు కొన్ని గంటలు నిర్విరామంగా పనిచేసినా ఇవ్వలేవు. పైగా యంత్రాల వలన మీకు అనారోగ్యాలు కలుగుతాయి. దుష్పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది. రక్తంలో మార్పులు సంభవించి రోగాల బారిన పడతారు.

మా వృక్షజాతి మీ ప్రజలకే కాకుండా ఈ స్వరకోటి జీవరాశులకు సంపూర్ణ సహాయాన్ని అందిస్తున్నాయి. ఇలా మీకు మేము చేస్తున్న సేవలో ప్రేమామృతాన్ని పంచుతూ తన్మయత్వాన్ని అనుభవిస్తుంటాము. అటువంటి మమ్ము.. మీ ప్రజలు రాతి గృహాలే స్వర్గసీమలుగా తలచి, ఎంతో కరుణతో, నిస్వార్థంతో మీకు సేవచేస్తున్న మమ్ము నరికి పోగులు పెట్టడమే కాకుండా మాపై ఆధారపడిన ఇతర మూగ జీవాలకు నిలువ నీడ లేకుండా చేస్తున్నారు. అందుకే మీ జంబూద్వీపాన్ని విడిచి నన్ను గౌరవించి, ఆదరించి ప్రేమించే ఈ సత్యలోక ప్రజల వద్ద ప్రశాంతంగా జీవిస్తున్నాను..'' అన్నది వనదేవత ప్రశాంత వదనంతో.


యువరాజు సజల నేత్రాలతో వనదేవతకు తన ద్వీపానికి రమ్మని ముకుళిత హస్తాలతో ప్రార్థించాడు.. ప్రాధేయ పడ్డాడు..

వనదేవత యువరాజును చూస్తూ...

''కుమారా... నీ ఆవేదనను అర్థం చేసుకోగలను. నేను చెప్పిన నిగూఢ ధర్మ రహస్యాలను ఆలకించావుగా.. మీ ద్వీప ప్రజలు నా జాతి నాశనం కోరనంత వరకు మీకు అంతా మేలే జరుగుతుంది. కనుక నీవు మీ ద్వీపానికి వెళ్ళి, మీ ద్వీపంలోని ప్రతి పౌరుడి చేతా ఒక్కొక్క మొక్క నాటించు. అప్పుడు నన్ను ప్రార్థించనవసరం లేదు. స్వయానా నేనే మీ ద్వీపానికి వచ్చి కొలువుతీరతాను. నేను చెప్పే మంత్రం పఠించు.. నీ ప్రజల చేతా పఠింపచేయి..'' అంటూ యువ రాజును దగ్గరకు తీసుకుని చెవిలో మంత్రోపదేశం చేసింది వనదేవత...

''వృక్షో రక్షతి రక్షితః'' అని.





## హాలీవుడ్‌లో టబు?

చాందినీబార్‌లో అద్భుతంగా నటించిన టబు హాలీవుడ్ సినిమాలో నటించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తోందని బాలీవుడ్‌లో ఒకటే పుకార్లు. దీని కోసం ఆమె ఒక ఏజెంట్‌ని నియమించుకుందని అంటున్నారు. అయితే టబు మాత్రం అవన్నీ నిజం కాదని కొట్టి పడేస్తోంది. ఇంతకు మునుపే తనకు ఆఫర్లొచ్చినా అంత సీరియస్‌గా తీసుకోలేదని అంటోంది. మగ్బూల్‌లో వేసిన యాంటీ హీరోయిన్ పాత్ర తనకెంతో ఇష్టమని, నటి అన్న తరువాత అన్ని రకాల పాత్రలు వేయాల్సిందేనని చెబుతోంది. ''ప్రాధాన్యత లేని పాత్రల్ని వేయడం నాకెంతమాత్రం ఇష్టం వుండదు. పాత్ర పూర్తిగా నచ్చితేనే నేను అంగీకరిస్తాను. లేదంటే కుదరదని చెప్పేస్తాను'' అంటోంది టబు. ఇలాంటి నియమాలన్నీ పెట్టడం వల్లే కాబోలు క్లోజ్‌ఫ్రెండ్ మేఘనా గుల్జార్ తన కొత్తసినిమాలో టబుకి వేషం ఇవ్వలేదు.